క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ట


సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పొందూరు: మండలంలోని రెడ్డిపేట గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. రుత్వీకులు సుసర్ల వెంకట సూర్యనారాయణ మూర్తి శర్మ, వేదుల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవం, యాగాలు, కుంకుమ పూజలు చేశారు. సీతారాముల ఉత్సవ మూర్తులను గ్రామంలో తిరువీధి చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కంబాపు సూర్యారావు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత


వైఎస్సార్ బీమా అందజేస్తున్న పడాల లక్ష్మణరావు

కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరుకు చెందిన పేకల మోహన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి భార్య శకుంతలకు వైఎస్సార్ బీమా తక్షణ సహయం కింద రూ.10 వేల నగదను వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల లక్ష్మణరావు గురువారం అందజేశారు. దిమిలి పంచాయతీ పరిధి బొడ్డగూడకు చెందిన సవర సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య భారతికి వైఎస్సార్‌బీమా తక్షణ సహయం కింద రూ.10 వేల నగదను వైఎస్సార్‌సీపీ నాయకుడు దారపు శ్రీరామకృష్ణ, ఎంపీటీసీ గూడ కవలమ్మ అందించారు. సచివాలయం కన్వీనర్‌లు గండివలస ఆనందరావు, ఎల్.జనార్దనరావు, దిమిలిలో పార్టీ నాయకులు దారపు నాగరాజు, సాగర్ ఉన్నారు.

వైభవంగా శోభాయాత్ర


అమ్మవారిని హంస వాహనంపై శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

సారవకోట: మండలంలోని అవలింగి నీలమణి అమ్మవారి శోభయాత్రను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీపంచమి పురస్కరించుకుని అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. హంస వాహనంపై అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాల్లో శోభయాత్ర నిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 108 విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

తప్పుడు ప్రచారం తగదు


మాట్లాడుతున్న ఎంపీపీ కిల్లి ఉషారాణి

పొందూరు: టీడీపీ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రను, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపీపీ కె.ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి విమర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకే పోలీసు అధికారులు నిబంధనలు విధించారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంపై టీడీపీ, జనసేన నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది మంచి పద్ధతి కాదని హితవుపలికారు. జి.నాగరాజు, గుడ్ల మోహన్, బాదాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నరసన్నపేట: వైఎస్సార్ కాంగ్రెస్‌సీపీ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


పాతపట్నం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పోలాకి: ఈదులవలస మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రదర్శన

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడలా గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా సంస్థల ప్రాంగణాలు మువ్వన్నెల జెండా రెపరెపలతో మురిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకం ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను వివరించి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్


ఆమదాలవలస రూరల్: తొగరాం డిగ్రీ కళాశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్


హిరమండలం: ప్రభుత్వ ఉన్న పాఠశాలలో పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు


మెళియాపుట్టి: పట్టుపురంలో ముస్లిం చిన్నారులతో కలిసి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ సంపతిరావు లక్ష్మి


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో జెండాకు వందనం చేస్తున్న ఉపసర్పంచ్ నర్సింహప్పారావు


పొందూరు: జెండాను ఆవిష్కరణ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కృష్ణసాయితేజ


సారవకోట: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


కొత్తూరు: రెవెన్యూ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణలో అధికారులు, సిబ్బంది


బూర్జ: రెవెన్యూ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎస్.రమణారావు, సిబ్బంది


ఎల్.ఎన్.పేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి


జలుమూరు: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థినులు


ఆమదాలవలస: కోర్టు ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి

గడపగడపలో సంతోషం


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- హామీలన్నీ అమలు చేశాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణదాస్

పోలాకి: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు నవరత్న పథకాలు అమలు చేశామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం గాతలవలస పంచాయతీ పరిధిలోని రాళ్లగోదాయివలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినవన్నీ చేసిచూపించాం కాబట్టే అవన్నీ మళ్లీ చెప్పటానికి ఇంటింటికీ వెళ్తున్నామన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సైతం పేదలకు సంక్షేమాన్ని అందజేశామని గుర్తుచేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డిది మాటతప్పని, మడం తిప్పని రాజకీయమన్నారు. చంద్రబాబులా ఆరువేల అబద్ధాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెట్టే రాజకీయం తమది కాదన్నారు. లోకేష్, పవన్, చంద్రబాబులకు ప్రజాసంక్షేమం పట్టదన్నారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు: మండలంలోని చల్లవానిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ, 11 కేవీ ఫీడర్ల మరమ్మతు పనులు, రోడ్డు క్రాసింగ్ పనుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు టెక్కలి ఈఈ ఎ.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5 గంటల విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు వాహనాల వేలం

కొత్తూరు: స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన రెండు ఆటోలను ఈ నెల 27న వేలం వేస్తున్నట్లు సెబ్ స్టేషన్ ఎస్‌ఐ డి.ప్రభాకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్ ఆవరణలో ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు నిర్దేశించిన డిపాజిట్ మొత్తం చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.

లోకేష్‌ది లక్ష్యం లేని పాదయాత్ర

- వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్

ఆమదాలవలస: నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ఒక లక్ష్యం అంటూ లేదని, పాదయాత్ర అంటే ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాళ్ల హృదయాలను తాకే ఒక పవిత్ర కార్యక్రమమని వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర వెనుక రాజకీయ దురుద్దేశం తప్ప ఇంకొక లక్ష్యం లేదని ఆరోపించారు. నిజంగా లోకేష్ ప్రజ కష్టాలు తెలుసుకోవడానికి ఈ పాదయాత్ర చేస్తుంటే..తన తండ్రి 40 ఏళ్ల రాజకీయ అనుభవంలో ప్రజలకు చేసింది మోసమని ఒప్పుకున్నట్లేనని ఆరోపించారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా వెన్నుపోట్లు, వ్యవస్థల దుర్వినియోగం, పెత్తందార్లకు దోచిపెట్టడం లాంటి వాటికే సరిపోయిందన్నారు. ఇప్పుడు ఆ వారసత్వాన్ని అందిపుచ్చుకోటానికి లోకేష్ ఈ బూటకపు పాదయాత్ర చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు ఈ రోజు మూడుపూటలా తింటూ, తన పిల్లలను చదివించుకుంటూ సమాజంలో గౌరవంగా బతుకుతున్నాడని, అందుకు కారణం జగనన్న సంక్షేమ పరిపాలనేనని గుర్తుచేశారు. పార్టీ నాయకులు పైడి రామారావు, కె.ఈశ్వరరావు, ఎ.కృష్ణ, గొండు నర్సింగరావు, చిగురుపల్లి గిరి, జి.భాస్కరరావు, రుప్ప దుర్గారావు, చింతాడ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొత్తూరులో గోగులు చల్లంనాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముంగింపు సందర్భంగా గరువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గోగులు చల్లం నాయుడు ఎంపీపీగా, ఏఎంసీ చైర్మన్‌గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ టోర్నీ ఈ నెల 11న ప్రారంభమైంది. 15 రోజులపాటు సాగిన ఈ టోర్నీలో శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, హిరమండలం, పాతపట్నం మండలాలతోపాటు పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు మండలాలకు చెందిన 96 జట్లు పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో కొత్తూరు లెవిన్ స్టార్‌పై గుమ్మలక్ష్మీపురం విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో కొత్తూరు లెవెన్ స్టార్, మూడో స్థానంలో కొత్తూరుకు చెందిన రాక్ స్టార్ జట్లు నిలిచాయి. ప్రథమ బహుమతి రూ.33,333, ద్వితీయ బహుమతి రూ.17,777, తృతీయ బహుమతి రూ.5,550 లతో పాటు జ్ఞాపికలను టోర్నీ నిర్వాహకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు గోగుల వరప్రసాదరావు పడాల లక్ష్మణరావు అందజేశారు.


విజేతలకు బహుమతులను అందజేస్తున్న వరప్రసాదరావు, లక్ష్మణరావు

సందడిగా సామూహిక అక్షరాభ్యాసం


సారవకోట: నవతేజ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు చేయిస్తున్న పురోహితుడు


నరసన్నపేట: ఓ ప్రైవేట్ పాఠశాలలో సామూహిక అక్షరభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

సారవకోట: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం శ్రీపంచమి పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 3 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు అక్షరాభ్యాసాలు చేశారు. సరస్వతీ దేవికి హోమం, పూజలు చేపట్టారు.

నరసన్నపేట: మండలంలోని జగ్గునాయుడుపేటతో పాటు మారుతీ నగర్‌లోని ప్రైవేట్ స్కూళ్ల ఆవరణలో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసాలు నిర్వహించారు. స్కూళ్ల వద్ద చిన్నారులతో సందడి నెలకొంది.

సరుబుజ్జిలి: గురుపంచమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో గల షిర్డీ సాయిబాబా ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. పురుషోత్తపురం ఆలయంలో అర్చకులు రాంబాబు శర్మ ఆధ్వర్యంలో బాబాకు అభిషేకాలు నిర్వహించారు. పూజల్లో పలువురు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పాతపట్నం: పాతపట్నం ఆల్‌ఆంధ్రా రోడ్డు సమీపంలో షిర్డీగిరిపై ఉన్న షిర్డీసాయి బాబా ధ్యాన మందిరంలో పంచమి సందర్భంగా సామూహిక అక్షరభ్యాసాలు చేపట్టారు. పాతపట్నంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులు అక్షరాభ్యాసాల్లో పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలో వసంత పంచమిని భక్తిశ్రద్ధలతో కొత్తూరు, కర్లెమ్మ ప్రాథమిక పఠశాలలతో పాటు కొత్తూరులోని విజ్ఞాన భారతిలో సరస్వతి దేవికి పూజలు చేశారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న జ్ఞానసరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో అక్షరభ్యాసం చేశారు. కొత్తూరు మాజీ సర్పంచ్ ఎల్.తాతబాబు, హెచ్ఎం కలమట శ్రీరాములు పాల్గొన్నారు.


పాతపట్నం: సాయిబాబా ధ్యాన మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం


కొత్తూరు: అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్ఎం కలమట శ్రీరాములు